మా తుఝే సలామ్

కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో మంగళవారం 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, కోర్టు ప్రాంగణాల్లో, స్వచ్ఛంద సంస్థలు, సింగరేణి, ఐటీసీ, నవభారత్ సంస్థల్లో, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. గాంధీజీ, అంబేడ్కర్ తదితరుల స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్య్ర త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వీట్లు పంచి పెట్టారు. పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


చుంచుపల్లి: వనపహార్‌లో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న డీఎఫ్‌ఓ కిష్టాగౌడ్


ఇల్లెందు: జాతీయ జెండాలు ప్రదర్శిస్తున్న జీఎం జాన్ ఆనంద్ తదితరులు



కొత్తగూడెంటౌన్: సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో


ఇల్లెందు: కోర్టు ఆవరణలో కీర్తి చంద్రిక రెడ్డి


తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గౌరవ వందనం సమర్పిస్తున్న దిండిగల రాజేందర్


కొత్తగూడెంఅర్బన్: త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో



కొత్తగూడెంరూరల్: డీసీసీ కార్యాలయంలో... పోట్ల నాగేశ్వరరావు, ఎడవల్లి కృష్ణ


జూలూరుపాడు ఎఫ్‌ఆర్‌ఓ కార్యాలయంలో..


ఇల్లెందు: పట్టణంలోని వ్యాపారుల ఆధ్వర్యంలో..


కొత్తగూడెంటౌన్: ఎస్‌ఆర్ ప్రైమ్ పాఠశాలలో..


పాల్వంచ: శ్రీ విద్య పాఠశాలలో...


కొత్తగూడెంఅర్బన్: మోడ్రన్ ఇక్బా పాఠశాలలో..


టేకులపల్లి రెవెన్యూ కార్యాలయంలో..


పోలీసుస్టేషన్‌లో.. సీఐ, ఎస్‌ఐ


పాల్వంచరూరల్: జగన్నాథపురం హైస్కూల్‌లో


ఇల్లెందు: మాంటిస్సోరీ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో


కొత్తగూడెంఅర్బన్: కిడ్స్ పార్క్ స్కూల్‌లో..


పాల్వంచ: కేటీపీఎస్‌లో సీత ప్రభాకర్‌రావు


సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలోని జయశంకర్ గ్రౌండ్‌లో...


చుంచుపల్లి: జెడ్పీలో కోరం కనకయ్య తదితరులు


జూలూరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో..



జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో..


ఇల్లెందురూరల్: విజయలక్ష్మీనగర్, తిలక్‌నగర్ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు


తహసీల్దార్ కార్యాలయంలో..


ఇల్లెందు: మున్సిపల్ కార్యాలయంలో.. చైర్మన్ డీవీ


సుజాతనగర్: తహసీల్దార్ కార్యాలయంలో...


సూపర్‌బజార్(కొత్తగూడెం): మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు క్యాంపు కార్యాలయంలో..

క్లుప్తంగా

విప్‌ను కలిసిన ఆర్డీఓ, తహసీల్దార్


కాంతారావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శిరీష, పుల్లయ్య

సూపర్‌బజార్(కొత్తగూడెం): ప్రభుత్వ విప్ రేగా కాంతారావును ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కొత్తగూడెం ఆర్డీఓ శిరీష, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య మంగళవారం విప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

గృహలక్ష్మి దరఖాస్తులపై ఇంటింటి విచారణ


ఒడ్డుగూడెంలో పరిశీలిస్తున్న ఎంపీడీఓ బాలరాజు

ఇల్లెందురూరల్: గృహలక్ష్మి దరఖాస్తులపై మంగళవారం పలు గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇంటింటి విచారణ ప్రారంభించారు. దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికి వెళ్లి దరఖాస్తులో ఇచ్చిన అంశాలను పరిశీలించారు. సొంత స్థలాన్ని తనిఖీ చేస్తున్నారు. పలు గ్రామాలలో విచారణ తీరును ఎంపీడీఓ బాలరాజు, ఎంపీఓ చిరంజీవి పరిశీలించి కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.

హైస్కూల్‌కు మినరల్ వాటర్ ప్లాంట్


హెచ్‌ఎం బాలాజీ, గ్రామస్తులతో హరి శ్రీధర్

జూలూరుపాడు: కాకర్ల హైస్కూల్ విద్యార్థుల తాగునీటి ఇబ్బందులను తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది హరి శ్రీధర్ ఆర్‌ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం కాకర్ల హైస్కూల్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలకు హాజరైన ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

మాల వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం ప్రారంభం


ప్రారంభిస్తున్న భాస్కర్

పాల్వంచ: పట్టణంలోని నెహ్రూనగర్‌లో మాల వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యాలయాన్ని నాయకులు కాల్వ భాస్కర్ ప్రారంభించారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుంపురు వీరకుమార్, ఉపాధ్యక్షుడిగా బండి శ్రీను, సెక్రటరీగా తుంపురు అజయ్, ట్రెజరర్‌గా కల్లోజి పుష్పరాజు, జాయింట్ సెక్రటరీ చైతన్య, పవన్, శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కె.సంజీవరావు, కాల్వ ప్రకాశ్, దాసరి నాగేశ్వరరావు, చిన్న వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు, ఎలుక రామస్వామి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ఇల్లెందురూరల్: మండలంలోని జెండాలవాగు సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. సీఎస్పీ బస్తీకి చెందిన యాకూబ్‌పాషా, అయ్యూబ్, జమాల్, కోటి ఆటోలో చల్లసముద్రం వైపు వెళుతున్నారు. అదే సమయంలో మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన అనిల్, కుమార్, చింటు బొంబాయితండా గ్రామం నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తూ ఆటోను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో యాకూబ్, అయ్యూబ్, అనిల్‌లకు తీవ్రంగా గాయాలయ్యాయి. మిగతా ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఇల్లెందు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పురిటిగడ్డను రక్షించుకుందాం..



మాట్లాడుతున్న సాబీర్‌పాషా

ఇల్లెందు: బొగ్గు పరిశ్రమకు పుట్టినిల్లు అయిన ఇల్లెందు గడ్డను రక్షించుకోవాల్సిన అవసరం మనందరి మీద ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం ఇల్లెందులో ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ మహాసభ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో యూనియన్ నేతలు ఎస్‌వీ రమణ, ముస్తఫా అధ్యక్షతన జరిగింది. మాట్లాడుతూ.. సింగరేణిలో కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఏఐటీయూసీకి మాత్రమే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో పూర్వ వైభవం కోసం ఏఐటీయూసీ జెండా ఎగుర వేయాలని, ఇల్లెందును రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని, ఇల్లెందును కాపాడుకోవాలని కోరారు. ఏఐటీయూసీ నాయకులు మిర్యాల రంగయ్య, కె.సారయ్య, కె.రాజ్‌కుమార్, డి.శంకర్, రమణ, రాజారాం, కౌన్సిలర్ కె.రవీందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల జనజాగరణ

ఇల్లెందు: కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీల రైతుకూలీ సంఘం కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం ఇల్లెందులో జనజాగరణ నిర్వహించారు. తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి, రాంసింగ్, ఎస్‌ఐ నబీలు మోదీ విధానాలను తీవ్రంగా విమర్శించారు. రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రైవేటీకరణ విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తమను తాము కాపాడుకునేందుకు కార్మికులు, రైతులు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో రామటింకి అంజయ్య, మోకాళ్ల కృష్ణ, సుధాకర్, నరాటి వెంకన్న, ఎల్.రవి, మోహన్‌రావు, సురేష్ పాల్గొన్నారు.


జనజాగరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న రైతు కూలీ, కార్మిక సంఘాలు

16 నుంచి కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు


మాట్లాడుతున్న వైద్యాధికారి దినేష్

టేకులపల్లి: ఈనెల 16 నుంచి 31 వరకు గ్రామాల్లో అనుమానాస్పద కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు (ఎల్‌సీడీసీ) కార్యక్రమం మండల వ్యాపితంగా జరుగుతుందని జయప్రదం చేయాలని సులానగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి కందుల దినేష్ అన్నారు. ఎల్‌సీడీసీ సన్నాహకంగా మంగళవారం వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సూపర్‌వైజర్ సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్‌లో శిక్షణ నిర్వహించారు. నేటి నుంచి జరిగే ఈ సర్వే కార్యక్రమం ఉదయం 6 నుంచి 9 గంటల మధ్యలో గృహ సందర్శన చేయాలని, ఈ వ్యాధిపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సీతమ్మ, వజ్జా పార్వతి ఇల్లెందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, లెప్రసీ నోడల్ పర్సన్ పోరండ్ల శ్రీనివాస్, పల్లె దవాఖానా వైద్యులు ధరణి, రుక్సానా, శైలజ, చందన అమూల్య, ఇంద్రజ, హారిక, సూపర్‌వైజర్లు నాగుబండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, వీసం శకుంతల, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనదారుల ఘర్షణ

కొత్తగూడెంటౌన్: పట్టణ పరిధిలోని పోస్టాఫీస్ సెంటర్‌లోని పెట్రోల్ బంకు సమీపంలో మంగళవారం వాహనదారులు ఘర్షణపడి కొట్టుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. పోస్టాఫీస్ సెంటర్‌లో ఇద్దరు ద్విచక్ర వాహనదారులు బస్టాండ్ నుంచి వస్తున్న క్రమంలో గొడవపడ్డారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుంటుండగా జీపును చూసి ఆ ఇద్దరు పరారయ్యారు. ఈ విషయంపై వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జలాశయంలో జెండాకు సెల్యూట్


పడవపై సెల్యూట్ చేస్తున్న రాజ్‌కుమార్

కొత్తగూడెంరూరల్: కిన్నెరసాని జలాశయంలో నాటుపడవపైన జెండాను ఎత్తి సెల్యూట్ చేసి దేశభక్తిని చాటుకున్నాడు కుంజరాజ్‌కుమార్. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండలం కిన్నెరసాని రిజర్వాయర్‌లో లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన కుంజా రాజ్‌కుమార్ మంగళవారం నాటుపడవకు భారీ త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసి సెల్యూట్ చేస్తూ ఆనంద ద్వీపాన్ని సందర్శించాడు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం


నాగారం విద్యుత్ సబ్‌స్టేషన్

పాల్వంచరూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం భారతదేశం మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కానీ జగన్నాథపురం, నాగారం విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద జెండాను ఆవిష్కరించకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చూపారు. ప్రతిసారీ ఇక్కడ ఆగస్టు15, జనవరి 26 జెండా ఆవిష్కరిస్తారు. కానీ ఏం జరిగిందో తెలియదు 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకులకు దూరంగా ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జూలూరుపాడు: పడమటనర్సాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జూలూరుపాడు ఎన్‌పీడీసీఎల్ ఏఈ సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

హైవే బాధితులకు ఎమ్మెల్యే భరోసా

టేకులపల్లి: జాతీయ రహదారి 930పీ కి సంబంధించి టేకులపల్లి సెంటర్‌కు చెందిన ప్రజలు, వ్యాపారులు ఆందోళన చెందుతున్న విషయం తెలిసిందే. ఈ సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో బాధితులు మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియకు వినతిపత్రం అందజేశారు.

స్పందించిన ఆమె బాధితులతో కలిసి బోడు రోడ్డు సెంటర్‌ను పరిశీలించారు. వై జంక్షన్ కోసం ఎన్ని అడుగులకు ఎన్‌హెచ్ సిబ్బంది మార్కింగ్ చేశారు, ఎన్ని నివాసాలు, వ్యాపార సముదాయాలు కోల్పోతాయి తదితర వివరాలు స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. సుమారు 30 వరకు నివాసాలు, వ్యాపార సముదాయాలు కోల్పోవాల్సి వస్తుందని, దశాబ్దాలుగా జీవిస్తున్నామని, ఈ సెంటర్‌లో వ్యాపారాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధి పొందుతున్నారని ఆదుకోవాలని బాధితులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్‌కు సమస్యను వివరిస్తానన్నారు. మీకు అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు, బాధితులు లక్కినేని సురేందర్ రావు, గుడిపూడి మోహన్‌రావు, కృష్ణార్జున్‌రావు, నోముల భానుచందర్, అప్పారావు, బాబు, వెంకటేశ్వర్లు, వీరయ్య, కందస్వామి, బాలాజీ, రామా, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల నిరవధిక సమ్మె ప్రారంభం

సింగరేణి(కొత్తగూడెం): తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెంలోని చిల్డ్రన్స్ పార్క్ వద్ద కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల నిరవధిక సమ్మెను సీఐటీయూ నాయకులు డి.వీరన్న ప్రారంభించారు. మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 23 సంవత్సరాల నుంచి సుమారు 5000 మంది కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలుగా పనిచేస్తున్నారని వీరి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశామని, నిరసన కార్యక్రమాలు నిర్వహించినా స్పందన లేదన్నారు. ఆగస్టు 15 నుంచి సమ్మె చేస్తామని జూలై 31న నోటీసు ఇచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం ఎంపీహెచ్‌ఏఎఫ్ ద్వారా 1520 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసిందని దాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.


సమ్మెలో నినాదాలు చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలు

అటెన్షన్ ప్లీజ్

పొంచి ఉన్న ప్రమాదం

పాల్వంచ మండలం రాజాపురం, యానంబైల్ గ్రామాల మధ్య కిన్నెరసాని వాగుపై నిర్మాణం జరుగుతున్న బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారిపై మట్టికుప్పలు వాహనదారుల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి పక్కన పోసిన మట్టి రోడ్డుపైకి జారిపోవడంతో ఉల్వనూరు నుంచి రాజాపురం వచ్చే ఆటోలు, ద్విచక్రవాహనాదారులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని వాహనాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – పాల్వంచరూరల్


ప్రశ్నించాల్సిన అధికారి : వంశీ, ఆర్‌అండ్‌బీ ఏఈ
సెల్ నెంబర్: 9603465426